# పీఆర్సీ కమిషన్‌కు యస్.టి.యు.సమర్పించిన ప్రతిపాదనలు

ఉపాధ్యాయులు, ఉద్యోగుల నూతన స్కేళ్లు తేది: 01.07.2013 నుంచి అమలు కోరుతూ జేఏసీ ఆందోళనా కార్యక్రమాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం 10వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేసింది. వేతన సవరణ సంఘాన్ని ఉత్తర్వు నం. 95 జి.ఎ.డి. తేది: 08.02.2013 ద్వారా శ్రీ పి.కె. అగర్వాల్ అధ్యక్షతన ఏర్పాటు చేసింది. వేతన సవరణ సంఘం లేఖ నం. 8పీఆర్సీ/2013, తేది: 20.04.2013 ద్వారా రాష్ట్రోపాధ్యాయ సంఘాన్ని ప్రతిపాదనలు సమర్పించమని కోరగా లేఖ నెం. యస్.టి.యు./158/2013, తేది: 28.05.2013 ద్వారా పీఆర్సీ చైర్మన్‌కు ప్రతిపాదనలు సమర్పించడం జరిగింది.

**<u>ముఖ్యాంశాలు:</u>** ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (ఎ.ఐ.సి.సి.ఐ) పాయింట్ల పెరుగుదల మరియు కుటుంబం (సగటున ఆరుగురు సభ్యులు) ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన జీవనం సాగించుటకు నెలసరి అవసరాలు తీర్చుకోవడానికి అనుగుణంగా ప్రతిపాదనలు సమర్పించడం జరిగింది.

**కనీస వేతనం** – రూ.15,200/-, **గరిష్ట వేతనం:** రూ.1,45,370/- నిష్పత్తి : 1:9.56, **ఫిట్‌మెంట్** – 62% తేది: 01.07.2013 నుండి పీఆర్సీని అమలు చేస్తూ అదే రోజు నుండి ఆర్థిక చెల్లింపులు చేయాలి.

**<u>ప్రతిపాదిత మాస్టర్ స్కేల్:</u>** 15200-450-16550-500-18050-550-19700-610-21530-670-23540-750-25790-830-28280-920-31040-1020-34100-1130-37490-1250-41240-1380-45380-1520-49940- 1680-54980-1850-60530-2050-66680-2260- 73460-2500-80960-2750-89210-3050-98360- 3360-108440-3700-119540-4100-131840-4510-145370

32 గ్రేడ్‌లతో 73 స్టేజీలతో మాస్టర్ స్కేల్ ప్రతిపాదించడం జరిగింది. ప్రతి 3 సంవత్సరాలకు ఇంక్రిమెంటు రేటు మారుతుంది. వేతనం గరిష్ట స్థాయికి చేరినప్పుడు 5 స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి. కొన్ని కేటగిరిల (ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్) ఉపాధ్యాయులు ఎ.ఎ.ఎస్ క్రింద తర్వాత స్కేలు పొందడానికి కావలసిన విద్యార్హత పొందే అవకాశం లేనందున స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు కొనసాగించాలి.

| <u>ఉపాధ్యాయుల వేతన స్కేళ్లు</u> | <u>ప్రస్తుత స్కేళ్లు</u> | <u>ప్రతిపాదిత స్కేళ్లు</u> |
|---|---|---|
| 1. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు తత్సమానులు | 10900-31550 | 25040-71200 |
| 2. స్కూల్ అసిస్టెంట్ తత్సమానులు | 14860-39540 | 34100-89210 |
| 3. మండల విద్యాశాఖాధికారులు | 16150-42590 | 41240-98360 |
| 4. గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులు | 18030-43630 | 41240-98360 |
| 5. గ్రేడ్-1 ప్రధానోపాధ్యాయులు/ డిప్యూటీ విద్యాశాఖాధికారులు | 18030-43630 | 46900-105080 |

**<u>అప్రయత్నపదోన్నతి పథకం:</u>** ప్రస్తుతం ఉన్న 6/12/18/24 సం॥ల స్కేళ్ళకు బదులుగా 5/10/15/20/25 సం॥ల స్కేళ్ళు మంజూరు చేయాలి. SPP-II స్కేలును SPP-II-A, SPP-II-B స్కేళ్లుగా విభజించి SPP-II-A స్కేలులోనే ఒక అదనపు ఇంక్రిమెంటు మంజూరు చేస్తూ SPP-II-B స్కేలుగా ఇవ్వాలి. 6 g(i) సూత్రాన్ని పదోన్నతి స్కేళ్లకే కాక ఎ.ఎ.ఎస్.కు వర్తింప చేయాలి. రెగ్యులర్ ప్రమోషన్లకు ఇచ్చే సడలింపు ఎ.ఎ.ఎస్.కు వర్తింపచేయాలి. SPP-II స్కేలు పొందిన వారికి కూడా FR 22(B) ప్రకారం వేతన స్థిరీకరణకు అవకాశమివ్వాలి. స్టెప్ అప్ చేసుకోవడానికి ఒకే సబ్జెక్ట్ నిబంధన తొలగించాలి. ఒకే కేడర్ నిబంధన సడలించి, ఒకే కేటగిరిని ప్రమాణికంగా తీసుకోవాలి.

**<u>ప్రత్యేక వేతనాలు:</u>**

| <u>1. హెచ్.ఎం. అలవెన్స్</u> | <u>ప్రస్తుతం</u> | <u>ప్రతిపాదించినది</u> |
|---|---|---|
| 1. ఉన్నత పాఠశాలల హెచ్.ఎం.లు | - | 1000/- |
| 2., యు.పి. హెచ్.ఎం. | 100/- | 700/- |
| 3. ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం.లు (ఎల్.ఎఫ్.ఎల్.) | - | 500/- |
| 4. ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం. | 75/- | 500/- |
| 5. ఏకోపాధ్యాయుడు | 50/- | 400/- |
| 6. హయ్యర్ క్లాస్ అలవెన్స్ | 100/- | 1000/- |

**<u>2. కన్వేయక్స్ అలవెన్స్ (పి.హెచ్.) 900/- 2500/-</u>**

**<u>3. రీడర్స్ అలవెన్స్</u>**

| | | |
|---|---|---|
| 1. యస్.జి.టి. | | |
| 2. ఎస్.ఎ. | 400/- | 3000/- మొత్తాన్ని కాని లేదా... |
| 3. జూనియర్ లెక్చరర్స్ | 600/- | అసిస్టెంట్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలి. |

- ఎఫ్.టి.ఎ., డి.ఎ., టి.టి.ఎ. వంటి అలవెన్స్‌లు రెట్టింపు చేయాలి
- సి.సి.ఎ. రేట్లను పెంచి 1986 పీఆర్సీలో అమలు చేసిన విధంగా మూల వేతనంపై 6 శాతాన్ని ఇవ్వాలి.

***(Contd...2)***

**ఇంటి అద్దె భత్యం:** ఇంటి అద్దె భత్యం ఎ1 సిటీకి 30 కి.మీ. ఫెరిఫెరిగా నిర్ణయించి 35%, పట్టణాలు/జిల్లా కేంద్రాలకు 20 కి.మీ. ఫెరిఫెరిగా నిర్ణయించి 25%, ఇతర ప్రాంతాలకు 20% చొప్పున చెల్లించాలి. గరిష్ట పరిమితి తొలగించాలి. మారుమూల గ్రామాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు అదనపు ఇంటిఅద్దె 2% చెల్లించాలి.

**ఎల్.టి.సి.:** ప్రస్తుత విధానాన్నిసవరించి **జర్నీపాస్** సౌకర్యం కల్పించాలి. రూ.20,000/-పైగా వేతనం పొందుచున్న ఉద్యోగులకు **ఎసి.2టైర్** ప్రయాణానికి అనుమతించాలి.

**హెల్త్‌కార్డులు :** వైద్య సౌకర్యం పొందడానికి సీలింగ్ పరిమితి తొలగించి అన్ని గుర్తింపు ఆస్పత్రులలో ఓ.పి. సౌకర్యంతో కూడిన హెల్త్ కార్డులు ఇవ్వాలి. ఈ సౌకర్యాన్ని ఎయిడెడ్ మరియు విజయవాడ, విశాఖ కార్పోరేషన్ సిబ్బందికి/ఉపాధ్యాయులకు అందరికీ వర్తింపు చేయాలి.

**దహన సంస్కరణ అలవెన్స్:** దహన సంస్కరణల ఖర్చులకై ఉద్యోగులకు/పెన్షనర్లకు ఒక నెల వేతనం/ఒక నెల పెన్షన్ లేదా రూ.25వేలు ఏది ఎక్కువైతే ఆ మొత్తాన్ని చెల్లించాలి.

**పెన్షన్ స్ట్రక్చర్:**

1. పూర్తి పెన్షన్ పొందుటకు 33 సం॥ల కాలపరిమితిని 30 సం॥లకు పరిమితం చేయాలి.
2. రిటైర్‌మెంట్ గ్రాట్యుట్ గరిష్ట పరిమితి తొలగించాలి.
3. అదనపు అర్హతలు, ఫ్యామిలీ ప్లానింగ్ ఇంక్రిమెంట్లను పెన్షన్ సౌలభ్యాలు పొందడానికి లెక్కించాలి.
4. పెన్షనర్లకు ఇంటి అద్దె భత్యం చెల్లించాలి
5. ఉద్యోగుల వలె పెన్షనర్లకు మాస్టర్ స్కేల్ ప్రతిపాదించాలి.
6. కమ్యూటేషన్ పునరుద్దరణ కాలాన్ని 15 సంవత్సరాల నుండి 10 సంవత్సరాలకు తగ్గించాలి.
7. ఐచ్ఛిక పదవీ విరమణ కొరకు అర్హత సర్వీసును 20 సంవత్సరాల నుండి 15 సంవత్సరాలకు తగ్గించాలి.
8. ప్రభుత్వ ఉద్యోగ గరిష్ట వయస్సు 36 సం॥కు తక్కువ సర్వీసుతో ఉద్యోగి పదవీ విరమణ చేస్తున్నందున పెన్షన్‌కు వెయిటేజీకి 5 సం॥ల నుంచి 8 సం॥లకు పెంచాలి.
9. అదనపు పెన్షన్ పొందే వయస్సును 65 సం॥లకు తగ్గించాలి.
10. 25 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగుల సర్వీసు పుస్తకాలు డ్రాయింగ్ అధికారి ఎ.జి. కార్యాలయానికి పంపి ఆడిట్ చేయించాలి.
11. పెన్షనర్లకు ఇచ్చే మెడికల్ అలవెన్స్ రూ.200/- నుంచి 1000/-కి పెంచాలి.
12. ఫైనాన్షియల్ అసిస్టెన్స్ పొందుతున్న వారికి ఆ మొత్తంపై డి.ఆర్. చెల్లించాలి.

- టెర్రరిస్టు కార్యకలాపాలలో మరణించిన ఉద్యోగులకిచ్చే సహాయాన్ని రూ.25,00,000/-లకు పెంచాలి.
- కొత్త పెన్షన్ పథకాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి.
- 20 సం॥ల సర్వీసు పూర్తి చేసుకున్న ప్రభుత్వ ఉద్యోగులకు ఇంటి స్థలాన్ని కేటాయించి, ఇంటి నిర్మాణ ఖర్చుకు చెల్లించాలి.

**అడ్వాన్స్‌లు:**

- మోటర్ సైకిల్ అడ్వాన్స్ 60,000/- నుండి 75,000/-కు, కారు అడ్వాన్స్ రూ. 4.5 లక్షల నుండి 6 లక్షలకు పెంచాలి.
- మ్యారేజ్ అడ్వాన్స్ రూ. 1,00,000/-కు పెంచాలి.
- కంప్యూటర్ అడ్వాన్స్ అందరు ఉద్యోగులకు రూ.50,000/- చెల్లించాలి.
- అడ్వాన్సులను తిరిగి చెల్లించడానికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకున్న సదుపాయాన్ని ఉద్యోగులకు వర్తింపచేయాలి.
- పండుగ అడ్వాన్స్/విద్యా అడ్వాన్స్ అందరు ఉద్యోగులకు రూ.20,000/- చెల్లించాలి.
- ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యాన్ని రూ.6,000/-లకు పెంచాలి.

**ప్రత్యేక ప్రతిపాదనలు:**

- 2010 స్కేళ్లు నష్టపోయిన సీనియర్ ఉపాధ్యాయులకు న్యాయం చేయడానికి బంచింగ్ సిస్టం అమలు చేసి ప్రతి 3 సం॥లకు ఒక వెయిటేజీ ఇంక్రిమెంట్ ఇవ్వాలి.
- స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి.
- ఉన్నత పాఠశాలల్లోని పోస్టులన్నింటిని స్కూల్ అసిస్టెంట్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేయాలి.
- విద్యాశాఖను **"నాన్‌వెకేషన్ డిపార్ట్‌మెంట్"**గా పరిగణించి ఆర్జిత సెలవు మంజూరు చేయాలి.
- మున్సిపల్ ఉపాధ్యాయుల **"సర్వీసు రూల్స్"** వెంటనే విడుదల చేయాలి.
- 2010 పీఆర్సీలో జూనియర్ వేతన నష్టపు సెలవు వేతన స్థిరీకరణలో సీనియర్ కన్నా ఎక్కువ వేతనం పొందడం జరిగింది. ఈ సంబద్ధాన్ని తొలగించి **"సీనియర్ ఫ్రీపొన్మెంట్"** అవకాశం కల్పించాలి.
- సబ్ సీక్వెంట్ ఇంక్రిమెంట్ ఆప్షన్ అవకాశం కల్పించాలి.
- శాశ్వత బదిలీల కోడ్ రూపొందించి వేసవి సెలవులలో అమలు చేయాలి.
- రాష్ట్రంలో 3.80 లక్షల మండల పరిషత్/జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల ZPPF ను UPF కు మార్పు చేయాలి.
- హెచ్.ఎం./ఎం.ఇ.వో. వేతన స్కేళ్లను సమానం చేసి గత పీఆర్సీ నందు దొర్లిన అసంబద్ధాన్ని తొలగించాలి.

***(Contd...3)***

- యం.ఇ.వో./డిప్యూటీ ఈవో పోస్టులను రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేయాలి. డిప్యూటీ ఈవో పోస్టులను అసెంబ్లీ నియోజకవర్గ స్థాయికొకటి మంజూరు చేయాలి. అలాగే ఎయిడెడ్ పాఠశాలల్లో ఖాళీలను భర్తీ చేయాలి.
- కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి రెగ్యులర్ ప్రాతిపదికన పోస్టులు భర్తీ చేయాలి.
- డ్రాయింగ్ అధికారే ఉద్యోగికి లాభదాయకమైన ఆప్షన్ ఎంపిక చేసి వేతన స్థిరీకరణ చేయాలి. వ్యత్యాసాలను సరిచేసే అధికారం ఇవ్వాలి.
- తల్లిదండ్రులు మరణించిన ఉద్యోగులకు కర్మ కాండల నిమిత్తం 15 రోజుల ప్రత్యేక సెలవు మంజూరు చేయాలి.
- ఎస్.సి./ఎస్.టి. ఉపాధ్యాయులకు 342 జీవో ద్వారా పి.జి., యం.ఇ.డి. చదివే సౌకర్యం కల్పించాలి.
- మహిళల టీచర్లు/ఉద్యోగులకు **ఉచిత బస్‌పాస్** సౌకర్యం కల్పించాలి.
- జిల్లాను యూనిట్‌గా పరిగణించి మున్సిపల్ ఉపాధ్యాయులకు **ప్రమోషన్మెంట్** అవకాశం కల్పించాలి.
- **2003** డీఎస్సీ ఉపాధ్యాయులకు **పాత పెన్షన్** విధానం వర్తింపచేయాలి.
- మున్సిపల్ ప్రధానోపాధ్యాయులకు **గెజిటెడ్** హోదా కల్పించి **డ్రాయింగ్ అధికారాలు** ఇవ్వాలి.
- 1998 పీఆర్సీ వరకు అనువైన అర్ధవేతన సెలవుకు పూర్తి డి.ఎ. పొందు సౌకర్యం పునరుద్ధరించాలి.
- ఆర్జిత, అర్ధవేతన సెలవు పదవీ విరమణ సమయంలో నగదు చేసుకొనేటప్పుడు 300 రోజుల పరిమితి తొలగించాలి.
- గ్రూప్ ఇన్సూరెన్స్ పథకంలో నెలకు గ్రూప్–ఎ వారికి రూ. 720/–, గ్రూప్–బి వారికి రూ. 360/–, గ్రూప్–సి వారికి రూ. 180/–, గ్రూప్–డి వారికి రూ.90 మినహాయింపు చేయాలి.
- 1982 రీగ్రూపింగ్ స్కేళ్లలో తేది: 01.12.1982కు ముందు తర్వాత డిగ్రీ, బీఈడీ అర్హతలలో ఉద్యోగం పొందిన ఉపాధ్యాయుల మధ్య వ్యత్యాసం సవరించాలి.

## ప్రభుత్వ ఆదాయ పెంపుకు సూచనలు :

- ప్రభుత్వంపై అదనపు భారంపడకుండా నివారించుటకు నిర్దిష్ట కాలవ్యవధిలోనే ప్రాజెక్టులు/పథకాలు పూర్తి చేయాలి.
- ప్రభుత్వ పథకాల అమలులో అన్నిస్థాయిల్లోనూ అవినీతి నియంత్రణకు గట్టి చర్యలు తీసుకోవడం ద్వారా నాణ్యత పెరుగుతుంది. తద్వారా ప్రభుత్వ డబ్బు వృథా కాదు.
- ప్రభుత్వ పథకాల ప్రచార భారాన్ని నియంత్రించాలి.
- ప్రభుత్వ భవనాలు/స్థలాలు/లీజుకిచ్చే క్రమంలో పారదర్శకంగా బహిరంగ టెండర్ వేలంద్వారా అధిక రాబడి పొందవచ్చు
- కుటుంబ ఆదాయ/వ్యయాల నిర్ధారణ లోపరహితంగా నిర్ధారించి పేదవారికే ప్రభుత్వ రాయితీలు అందేలా చూడాలి.
- ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలతో బాటు వివిధ ప్రైవేట్ సంస్థలపై "డెవలప్‌మెంట్ టాక్స్"ని భారీగా వసూలు చేయాలి.
- అన్ని ప్రభుత్వ శాఖల్లో ఆన్‌లైన్ సౌలభ్యాన్ని అమలు చేసి ఫైళ్లు తిరుగు స్థితిని నివారించాలి. ప్రభుత్వ అధికారాలు వికేంద్రీకరణ చేసి, గ్రామ పంచాయతీలను బలోపేతం చేయాలి.
- ప్రభుత్వ నిబంధనలు పాటించని సంస్థలైనా/వ్యక్తులైనా భారీ స్థాయిలో జరిమానా విధించాలి. ఆ తప్పులు పునరావృతం కాకుండా ఉంటుంది. ఆదాయము సమకూరుతుంది.
- ఆరోగ్యానికి హానికలిగించే సిగరెట్, పొగాకు, మద్యము తదితర వాటిని నియంత్రించాలి లేదా వాటితోపాటు లగ్జరీ వస్తువులపై అధిక పన్నులు వేయాలి
- వివిధ సంస్థలు/వ్యక్తుల వద్ద గల "నల్ల డబ్బును" స్వాధీనం చేసుకోవడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి.
- అన్ని శాఖల్లో ఖాళీ గల పోస్టులను భర్తీ చేయడంతోబాటు పదవ తరగతి, ఆపైన చదివిన నిరుద్యోగ యువతకు ప్రభుత్వమే ఉపాధి కల్పించి ఉత్పాదకతను పెంచడం ద్వారా ఆదాయమును పెంచుకోవచ్చు.

**మెరుగైన జీవన ప్రమాణం కొరకు మంచి జీతాలు చెల్లించి సిటిజన్ చార్ట్ ప్రకారం మరింత అంకిత భావంతో సేవలను అందించడానికి ఉద్యోగులను ఉపయోగించుకోవాలి.**

**ఉద్యమాభివందనములతో...**

సదా సంఘ సేవలో...

( బి. భుజంగరావ్ )
అధ్యక్షులు

( కత్తి నరసింహారెడ్డి )
ప్రధాన కార్యదర్శి